మన ప్రజా అక్షర న్యూస్

TEL TEL - 20684

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...



విలేకరులు కావలెను

ప్రతీ అక్షరం.. ప్రజల పక్షం..

లక్ష్యంగా నిత్య నూతనంగా వెలువడుతూ పాఠకుల నుండి విశేష ఆదరణ పొందుతున్న

మన ప్రజా అక్షరం

దిన పత్రికలో పని చేయుటకు తెలుగు రెండు రాష్ట్రాల్లో ఔత్సాహికులకు ఆహ్వానం

ఉమ్మడి జిల్లా బ్యూరోలు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు

భూపతి శ్రీనివాస్ - సంపాదకులు

9701674275,7893114275 www maa praja aksharam.com



DIGITAL DAILY NEWS PAPER | 24 సోమవారం,మార్చి 2025 | సంపుటి : 02 | సంచిక : 33 | పేజీలు :09

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM , VIJAYAWADA, VISHAKAPATNAM, TIRUPATHI


CELEBRATING 25 YEARS

### ఏడాదంతా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు..

# బ్రహ్మాండంగా కార్యక్రమాలు

పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ సెలెబ్రేషన్స్ జరుపుకోబోతున్నామని, ఈ రజతోత్సవంలో ఏడాదిపాటు బ్రహ్మాండంగా కార్యక్రమాలు ఉంటయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కరీంనగర్‌లో పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అన్ని జిల్లాల్లో, అన్ని నియోజకవర్గాల్లో, హైదరాబాద్‌లో రజతోత్సవ కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..'తెలంగాణ ఉద్యమం మొదలు, అధికార పార్టీగా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ సాధించిన విజయాల వరకు ఈ తరం పిల్లలకు తెలిసే విధంగా శిక్షణా శిబిరాలు ఉంటయ్. ఫొటో ఎగ్జిబిషన్‌లు ఉంటయ్. డాక్యుమెంటరీలు ఉంటయ్. ఏడాది మొత్తం అదే పని ఉంటది. ఏప్రిల్ 27న వరంగల్‌కు లక్షలాదిగా అందరం తరలిపోవాల్సి ఉంటది. సాయుధ పోరాటంలో సుద్దాల హన్మంతు తన పాట ద్వారా చెప్పినట్టు బండెనక బండిగట్టి ఏ బండి దొరికితే ఆ బండ్లె వరంగల్‌కు రావాలె. దేశం మొత్తం నివ్వెరపోయే విధంగా సభ జరగాలె. బీఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మాట్లాడే సన్నాసుల నోరు మూయించే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసుకోవాలె. ప్రతి నియోజవర్గానికి రాష్ట్ర పార్టీ నుంచి పరిశీలకులు, సమన్వయకర్తలు వస్తరు. వాళ్లు మీరు ఏంజేయాలో చెప్తరు.' అని కేటీఆర్ చెప్పారు.




తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందన్న హరీశ్

తమ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చారని మండిపాటు

ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ

### తులం బంగారం అని

# మోసం చేశారు



తమ ప్రభుత్వంలో తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని... ఇప్పటి వరకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గతంలో తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి... తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రలోని విపంచి కళాని లయంలో ఈరోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం అంటూ ప్రజలను మభ్యపెట్టారని... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని విమర్శించారు. చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారిని చులకనగా చూడొద్దని... టాటా, బిర్లా వంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న ఉద్యోగాలతోనే వారి జీవితాలను ప్రారంభించారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని అందరూ గొప్ప స్థితికి ఎదగాలని సూచించారు. సిద్దిపేటలోని కేసీఆర్ నగర్ కు చెందిన సల్మా నేహా అనే మహిళ నాలుగు ఉద్యోగాలు సాధించిందని ప్రశంసించారు.




రేసులో లేను.. ఇస్తే వద్దనను అనేలా బండి వ్యాఖ్యలు

రాష్ట్ర నాయకత్వం నిర్ణయిస్తే రబ్బర్ స్టాంపే: రాజాసింగ్

తెరపైకి రోజుకో కొత్త పేరు.. ఎటూ తేల్చని అధిష్ఠానం

# బీజేపీలో కుర్చీలాట..

### రాష్ట్ర అధ్యక్ష పదవిపై



# పీటముడి

2 లో

### ప్రజా సమస్యలను పరిష్కరించి

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- ప్రజల గొంతుకయ్యే ఎందుకే సిపిఎం ప్రజా చైతన్య పాదయాత్ర
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ
- రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్దరించాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్
- రామన్నపేట ప్రజా సమస్యలపై ప్రారంభమైన పాదయాత్ర

2 లో



ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం..

### తెలంగాణ స్పీకర్ కు

# సుప్రీం నోటీసులు

కాంగ్రెస్ లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

వాలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ కు బీఆర్ఎస్ ఫిర్యాదు

స్పీకర్ స్పందించడంలేదంటూ సుప్రీంకోర్టులో పిటిషన్

2




ఫాక్స్‌కాన్‌లో ఉద్యోగ నిబంధనలను తొలగించాలి

ఫ్యూచర్‌సిటీలో 100 ఎకరాల భూమిని మహిళా సంఘాలకు కేటాయించాలి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబిత

# పెండ్లికాని యువతులే జాబ్‌కు అర్హులా?



**హైదరాబాద్, మార్చి22 (ప్రజా అక్షరం ):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం చొరవతో తెలంగాణకు వచ్చిన ఫాక్స్‌కాన్ కంపెనీలో ప్రస్తుతం 18-20 ఏండ్ల లోపు వయసున్న, పెండ్లికాని యువతులే ఉద్యోగానికి అర్హులనే నిబంధన విధించిందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.

2 లో

# ఇందిరానగర్ బస్తి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

## మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్

**మల్కాజ్ గిరి మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

ఐడిపియల్ ఇందిరానగర్ లో నీ బస్తీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సమస్య,ఇండ్ల పట్టాల సమస్యలు పరిష్కరించాలని బస్తీ అద్యక్షుడు గిరి సాగర్, అంబేత్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పుట్టాపాగా మదు అన్నారు. మేడ్చల్ జిల్లా కూకట్ పల్లి మండలం ఐడిపియల్ ఇందిర నగర్ కి మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ వచ్చిన సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలు తీర్చాలని కోరుతూ వారికి వినతిపత్రాన్ని అందజేశారు. దానికి ఆయన అనుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు . కాలనీలో ఉన్న రోడ్లు విద్యుత్ డ్రైనేజీ సమస్యతో పాటు ఇండ్ల పట్టాలు కూడా ఇప్పించడానికి తన వంతు గురిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు. కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



# లింగ వివక్షత లేని సమాజం రావాలి

**బోయిన్పల్లి, సికింద్రాబాద్ మార్చి 23 (మన ప్రజా అక్షరం ప్రతినిధి)**

లింగ వివక్షత లేని సమాజంలో మహిళలకు సమన్యాయం కలుగుతుందని పలువురు వ్యక్తులు అభిప్రాయపడ్డారు. పెన్ గ్రూప్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ రాజ రాజేశ్వరి గార్డెన్లో ఉమెన్స్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు.అంతర్జాతీయ మెజిషియన్ సామల వేణు మాతృమూర్తి సామల సుగుణను ఘనంగా సత్కరించారు. సామల వేణు,వంగల శైలజ,కార్పొరేటర్ కొంతం దీపిక,పల్లవి గ్రూపు మల్కా పల్లవి పాల్గొన్నారు.



# షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ చైర్మన్ ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దళిత సమాఖ్య రాష్ట అధ్యక్షుడు బి.ఎన్.రామ్మోహన్.

## మేడ్చల్ జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి.

**శామీర్ పేట్, మార్చ్ 23, ( ప్రజా అక్షరం ) :-**

మేడ్చల్ జిల్లా దళిత సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు బి.ఎన్.రామ్మోహన్. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ క్యాస్ట్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ నగర గారి ప్రీతంను జన్మదినం సందర్భంగా బొకేతో సత్కరించి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉప్పరపల్లి హరికృష్ణ,వరుణ్ కుమార్, బి. యశోదర్ తదితరులు పాల్గొనారు.



# కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

## కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్

## కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్

## పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మొదటిపేజీ తరువాయి





**రామన్నపేట మార్చి 23 (నోముల శంకర్) ప్రజా అక్షరం ప్రతినిధి**

ప్రజా సమస్యలు పరిష్కరించి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల సమగ్రాభివృద్ధి-ప్రజా సమస్యల పరిష్కారంకై మండల వ్యాప్తంగా ఆరు రోజుల పాటు చేపట్టిన ప్రజా చైతన్య పాదయాత్ర ప్రారంభ సభ కొమ్మాయిగూడెంలో జరిగింది. ప్రారంభ సభకు ముఖ్య అతిధిగా హాజరైన జాన్ వేస్లీ మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గాలు లేక ప్రజా వ్యవస్థ అస్థవ్యస్తంగా మారిందని అన్నారు. ఎన్నికలు జరపకపోవడంతో గ్రామాలకు నిధులు రాక అభివృద్ధి కుంటు పడిందాన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ఒకే ఆర్థిక విధానాలను అనుసరిస్తున్నాయన్నారు.ఇటీవల పెట్టిన కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వ పథకాలకు నిధులు కేటాయించకుండా ఎలా అమలు చేస్తారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలిచ్చింది కానీ అమలు చేయడంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. రామన్నపేట ప్రాంతంలో రైతులను నమ్మించి వందలాది ఎకరాలను కొనుగోలు చేసి ప్రజల ప్రాణాలు తీసే కాలుష్య




పరిశ్రమ ఏర్పాటు చేస్తామంటే సిపిఎం ఊరుకోదని అన్నారు.రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలకు పెంచి మెరుగైన వైద్య సౌకర్యం అందించాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ మండలంలో అనేక గ్రామాలకు రోడ్ల సౌకర్యం, బస్సు సౌకర్యం లేకపోవడం విచారకరం అన్నారు. దశబ్దాలు గడుస్తున్నా ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాలువలను పూర్తి చేసి నీరు అందివ్వక పోవడం ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అన్నారు. కాంట్రాక్టర్లకు వర ప్రదాయనిగా మారింది తప్ప పూర్తి కావడం లేదన్నారు గ్రామాల్లో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించాకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరిచేదాకా పోరాటం ఆగదు మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలు పరిష్కరించే దాకా సిపిఎం పోరాటం ఆగదని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి జహంగీర్ అన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలని అధ్యయనం చేసి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడడమే ప్రజా చైతన్య పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు.రామన్నపేట గతంలో నియోజకవర్గ కేంద్రంగా, తాలూకాగా విలసిల్లి ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంగా ఉందన్నారు.ప్రస్తుతం జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా పునః రుద్దరించాలి అన్నారు. తరలిపోతున్న ప్రభుత్వ కార్యాలయాలను కాపాడాలని అన్నారు.పజా సమస్యలపై జరిగే పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం కావాలని అన్నారు. అంబుజా సిమెంట్ ప్రతిపాధిత స్థలం గేటు ముందు రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ, పాదయాత్ర బృందంతో కలసి నిరసన తెలిపారు. రామన్నపేట మండల కేంద్రంలో భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య, బట్టుపల్లి అనురాధ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, బూర్గు కృష్ణా రెడ్డి, పాదయాత్ర బృందం సభ్యులు జిల్లా జల్లెల పెంటయ్య,బొడ్డుపల్లి వెంకటేశం,బోయిని ఆనంద్,కందుల హనుమంతు,గన్నేబోయిన విజయభాస్కర్, వేముల సైదులు, గొరిగె సోములు,బోడిగె రజిత, మేడి గణేష్, కొమ్ము అంజమ్మ, శానగొండ రాము, జిల్లా కమిటీ వనం ఉపేందర్, బల్గురు అంజయ్య,మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి, కల్లూరి నగేష్,మాజీ వైస్ యం పిపి నాగటి ఉపేందర్, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, పులి బిక్షం, మునికుంట్ల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో కుర్చీలాట..

మొదటిపేజీ తరువాయి

**హైదరాబాద్, మార్చి 22 (ప్రజా అక్షరం ):**

బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి 'మ్యూజికల్ చైర్' ఆటను తలపిస్తున్నది. పదవిని ఆశిస్తున్న రేసుగుర్రాల జాబితాలో రోజుకో కొత్త పేరు వచ్చి చేరుతున్నది. అసలు నేతలు, వలస నేతలంటూ పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఇక అధిష్ఠానం సైతం అదిగో.. ఇదిగో అంటూ నాన్చుతున్నది. దీంతో ఎవరికి వారు వర్గాలుగా విడిపోయిన కీలక నేతలు రాష్ట్ర అధ్యక్షపదవి కోసం కుమ్ములాటలకు దిగుతున్నారు. ఒకరి అవకాశాలను మరొకరు దెబ్బతీయడమే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. ఇటీవల కొత్త ఎమ్మెల్సీలతో భేటీ సందర్భంగా కేంద్ర హోంశాఖ మంతి అమిత్‌షా పార్టీ నేతలను గట్టిగా మందలించినట్టు తెలిసింది. 'మీరు ఉన్నదే కొద్ది మంది. చేస్తే మంచి రాజకీయాలు చేయండి. లేదంటే వెళ్లిపోండి. మేం కొత్త నాయకత్వం తయారుచేసుకుంటం' అని ఓ స్థాయిలో క్లాస్ పీకినట్టు సమాచారం. అక్కడ తలూపిన నేతలు మళ్లీ రాష్ట్రానికి రాగానే ఎవరికి వారే అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అగ్గిరాజేసిన రాజాసింగ్, బండి బీజేపీలో ఇద్దరు కీలక నేతలు మంటలు రాజేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే రాజాసింగ్ శనివారం సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ 'నేను అధ్యక్ష రేసులే లేను' అంటూనే 'అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పని' అంటూ మనసులో మాట బయటపెట్టుకున్నారు. 'కొంతమంది అధ్యక్షులం అవుతున్నామంటూ ప్రచారం చేసుకుంటున్నారు ఇది పార్టీ క్షమశిక్షణకు వ్యతిరేకం, కార్యకర్తలను కన్ఫ్యూజ్ చేయొద్దు' అంటూ మరో వర్గానికి హెచ్చరికలు పంపించారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడం వెనుక శ్రమ అంతా తనదేనంటూ బండి ఢిల్లీ పెద్దల ముందు చెప్పుకున్నట్టు తెలిసింది. రాష్ట్రకమిటీ నిర్ణయిస్తే రబ్బర్ స్టాంపే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఫైనల్ చేసేది రాష్ట్ర కమిటీనా, లేక జాతీయ కమిటీనా అని ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రశ్నించారు. ఒకవేళ రాష్ట్ర కమిటీ ఎంపిక చేస్తే కొత్త అధ్యక్షుడు రబ్బర్ స్టాంప్‌గానే ఉంటారని సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ నుంచి పాత సామాన్లను బయటపడేయాలని అన్నారు. గతంలో పనిచేసిన అధ్యక్షుడు గ్రూప్ రాజకీయాలు చేసి పార్టీకి నష్టం చేశారని చెప్పారు. కొత్త బీజేపీ అధ్యక్షుడు అదే గ్రూపిజం చేస్తే పార్టీకి నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఫ్రీహ్యాండ్ ఇస్తే రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని జోస్యం చెప్పారు. కొత్త అధ్యక్షుడు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రితో రహస్య భేటీలు నిర్వహించవద్దని హితవు పలికారు. పార్టీలో పెద్దల దృష్టికి తీసుకువచ్చినా వినకపోవడం వల్లే ప్రజల ముందు పెడుతున్నానని వివరించారు. మోదీ చుట్టూ ప్రదక్షిణలు..రాష్ట్ర అధ్యక్షపదవిని ఆశిస్తున్న వారంతా ప్రధానమంత్రి మోదీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఇటీవలే కుటుంబంతో సహా వెళ్లి కలిసొచ్చారు. కానీ రాష్ట్రానికి చెందిన వారే ఈటలకు అధ్యక్ష పదవికి రాకుండా అడ్డుకున్నారన్నది ఆ పార్టీలో బహిరంగ రహస్యం. ఆ వెంటే మెదక్ ఎంపీ రఘునందనరావు సైతం కుటుంబంతో సహా మోదీని కలిశారు. మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ మొదటి నుంచి తనకు రాష్ట్ర అధ్యక్షపదవి ఇవ్వాలని కోరుతున్నారు. ధర్మపురి అర్వింద్ సైతం పోటీపడుతున్నారు. మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు చాలాకాలంగా ఆ పదవిపై ఆశ పెట్టుకున్నారు. కొత్తగా మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి పొల్సాని మురళీధర్‌రావు పేరు తెరపైకి వచ్చింది.

# తెలంగాణ స్పీకర్ కు సుప్రీం నోటీసులు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు సుప్రీంకోర్టు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలంటూ గతంలోనూ నోటీసులు ఇచ్చింది. ఇందుకు సుప్రీంకోర్టు గడువు కూడా విధించింది. 2023లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. ప్రజలు కారు గుర్తుపై గెలిపించాక పార్టీ మారడం వారి నమ్మకాన్ని వమ్ము చేయడమేనని బీఆర్ఎస్ విమర్శించింది.దీనిపై బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ స్పీకర్ ను ఆదేశించాలని కోరింది. విచారణ సందర్భంగా ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి, 10 మంది ఎమ్మెల్యేలు, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 22లోగా స్పందించాలని ఆదేశిస్తూ విచారణను 25వ తేదీకి వాయిదా వేసింది. అయితే, గడువు ముగిసినా తెలంగాణ స్పీకర్ స్పందించకపోవడంతో సుప్రీంకోర్టు తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసింది.

# పెండ్లికాని యువతులే జాబ్‌కు అర్హులా?

మొదటిపేజీ తరువాయి

ఆ నిబంధనను తొలగించేలా చొరవ చూపాలని ప్రభుత్వానికి సూచించారు. అసెంబ్లీలో శనివారం ప్రశ్నోత్తరాల సమయంలో మహిళా ఆంత్రప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రామ్‌కు సంబంధించి పలు ప్రశ్నలను ఆమె లేవనెత్తారు. ఫాక్స్‌కాన్ కంపెనీ కేవలం పెండ్లికాని మహిళలకే అవకాశం కల్పిస్తున్నదని తెలిపారు. దీంతో కంపెనీ చుట్టుపక్కల నివాసముంటున్న, ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు చేయాలని ఆసక్తి ఉన్న వివాహిత మహిళలకు నిరాశే ఎదురవుతున్నదని తెలిపారు. 14 వేల ఎకరాల్లో ఏర్పాటుచేస్తున్న ఫ్యూచర్ సిటీలో మహిళలకు 100 ఎకరాలు కేటాయించాలని, డ్వాక్రా మహిళలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.సిద్దిపేట, సిరిసిల్ల అన్నితీర్ల డెవలపైంది ఇండస్ట్రియల్ పార్క్‌లో ఎలాంటి వివక్ష చూపకుండా అన్ని నియోజకవర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న బీఆర్ఎస్ సభ్యుల కోరిక మేరకు మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. సిద్దిపేట, సిరిసిల్ల, ప్రశాంత్‌రెడ్డి నియోజకవర్గాలు అన్ని తీర్ల అభివృద్ధి అయ్యాయని వివరించారు. అవసరాన్ని బట్టి అక్కడ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతిపాదనలను పెడితే పరిశీలిస్తామని చెప్పారు. ఆంక్షలుంటే చర్యలు తీసుకుంటం: శ్రీధర్‌బాబు ఫాక్స్‌కాన్ కంపెనీలో పెండ్లికాని యువతులనే తీసుకోవాలనే నిబంధన లేదని, ఒకవేళ ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సభలో సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, తోల లక్ష్మీకాంతం, కసిరెడ్డి నారాయణరెడ్డి, రామచంద్రనాయక్ లేవనెత్తిన వివిధ ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. మహిళా ఆంత్రపెన్యూర్లకు, ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రాయితీల గురించి వివరించారు. 880 ఎకరాల్లో 1,02,703 మొబిలిటీ ఆహార ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటుచేసి 4 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రణాళికలను సిద్ధంచేశామన్నారు.

# వ్యవసాయ శాస్త్ర విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచి బంగారు పతకం అందుకున్న శ్రీకాంత్ రెడ్డి

## వ్యవసాయ రంగాన్ని స్థిరంగా, వాతావరణ మార్పులకు తట్టుకునేలా చేయడమే నా లక్ష్యం

### ఈ ఎస్ జి నిపుణుడి శ్రీకాంత్ రెడ్డి

నారాయణపేట, మార్చి 23

(ప్రజా అక్షరం ప్రతినిధి ):

వ్యవసాయ శాస్త్ర విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు గాను బంగారు పతకం సంపాదించారు. ప్రస్తుతం ముంబైలోని USA-ఆధారిత కంపెనీ ఫుడ్ చైన్ IDలో ESG నిపుణుడిగా పని చేస్తు మొత్తంమీద భారతీయ రైతులకు సేవ చేయడంతో పాటు వ్యవసాయాన్ని స్థిరంగా, వాతావరణ మార్పులకు తట్టుకునేలా చేయడమే నా ముందున్న ఏకైక లక్ష్యం అంటూ అన్నారు శ్రీకాంత్ రెడ్డి.తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా, మక్తల్ నియోజకవర్గ మాగనూరు మండలం, మారుమూల ప్రాంతం అయినా కొత్తపల్లి గ్రామీణ గ్రామంలో జన్మించిన శ్రీకాంత్ రెడ్డి అన్న విధంగా ఎదుగుతూ మార్పుల ప్రాంతానికి వన్నె తీసుకుని వచ్చారు. 2019లో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని PJTAU విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయంలో గ్రాడ్యుయేషన్ (బ్యాచిలర్ ఆఫ్ సైన్స్) పూర్తి చేసారు. గ్రాడ్యుయేషన్ తర్వాత అడ్మిషన్ పొందారు. 2021లో అగ్రోనమీలో నా మాస్టర్స్ డిగ్రీ (MSc) పూర్తి చేసారు. అనంతరం ICAR PhD ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 3వ ర్యాంక్ సాధించి అగ్రికల్చర్-1st అగ్రికల్చర్‌లో ప్రవేశం పొందారు అగ్రికల్చర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, న్యూఢిల్లీ.కోర్సు పని పూర్తి చేసిన తర్వాత న్యూ ఢిల్లీలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలోని ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ - సౌత్ ఏషియా రీజనల్ సెంటర్‌లో పరిశోధనను నిర్వహించారు. ఇక్కడ నేను వరి సాగులో స్థిరత్వం కోసం డైరెక్ట్ సీడెడ్ రైస్ పరిశోధనపై పనిచేశాను. 2025 జనవరిలో నేను నా థీసిస్, పీహెచ్‌డీని పూర్తి చేసారు. మార్చి 22న విశ్వవిద్యాలయం యొక్క 63వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ICAR-IARI నుండి PhD డిగ్రీని పొందారు. మొత్తంమీద భారతీయ రైతులకు సేవ చేయడంతో పాటు వ్యవసాయాన్ని స్థిరంగా, వాతావరణ మార్పులకు తట్టుకునేలా చేయడమే నా లక్ష్యం అంటూ శ్రీకాంత్ రెడ్డి తెలియ చేశారు.




# మహేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

### ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటాం

### మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే

నారాయణపేట, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి):

మక్తల్ మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో గత రెండు రోజుల క్రితం విద్యుత్ ప్రామధానికి గురై మరణించిన మహేష్ కుటుంబాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. మహేష్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మహేష్ కుటుంబానికి మనోధైర్యాన్ని అందించారు. అనంతరం అట్టి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి , మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, కట్ట సురేష్, కావాలితాయప్ప, కావలి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.






# మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వర స్వామి తిరుచ్చి సేవ

### -అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు..

దేవరకద్ర, మార్చి 23

(ప్రజా అక్షరం న్యూస్)

మహబూబ్ నగర్ జిల్లాలో ప్రధాన దేవాలయమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి పవిత్ర తిరుచ్చి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థానంలో ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవా పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర సేవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి శోభాయ మానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామివారిని దేవస్థానం ముందు ఉన్న మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, భక్తుల హరిణాశ్చమ్మరణ కాగడాల వెలుతురులో స్వామి వారి తిరుచ్చి సేవ ముందుకు కదిలింది. అనంతరం మండపం వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరిగి మళ్లీ తిరుచ్చి వాహనంపై స్వామివారిని గర్భగుడిలోకి తీసుకెళ్లి పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా తిరుచ్చి వాహనంపై దేవస్థానం పుర వీధుల గుండా స్వామివారు ఊరేగుతో భక్తకోటికి దర్శనం ఇచ్చారు. ఈ దృశ్యాన్ని చూసి వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించిపోయారు. విశేష దినోత్సవ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల ఆభరణాలు, రకరకాల పూలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ, ఈఓ శ్రీనివాసరాజు, పాలక మండలి సభ్యులు, దేవస్థానం పర్యవేక్షకుడు



నిత్యానంద చారి లతో పాటు దేవస్థానం సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత..

### -మందడి సరోజిరెడ్డి ఔదార్యం..

దేవరకద్ర, మార్చి 23 (ప్రజా అక్షరం న్యూస్)

దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బాధితుడికి ఆదివారం సరోజ్ మిత్రమండలి సభ్యులు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మదనాపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన షాహెది బేగం కుమారుడు సమీర్ ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడి చేయి విరిగి గాయపడ్డాడు. ఈ విషయాన్ని సరోజ్ మిత్ర మండలి సభ్యులు దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మందడి సరోజ్ రెడ్డికి సమాచారం అందించారు. దీంతో బాధితుడికి మందడి సరోజ్ రెడ్డి తన వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయాన్ని పంపించారు. అట్టి ఆర్థిక సహాయాన్ని సరోజ్ మిత్రమండలి సభ్యులు బాధితుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహంగీర్, వడ్ల నరేంద్ర చారి, వహీద్, ఉపేంద్ర చారి, రవి తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





### :- లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మక్కాన్సింగ్

గోదావరిఖని మార్చి 23

(ప్రజా అక్షరం ప్రతినిధి):-

స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.నియోజకవర్గంలోని రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలకు సంబంధించిన 148 మంది కళ్యాణ లక్ష్మీ, 23 మంది షాది ముబారక్ సంబంధించిన కోటి 71, 19, 836 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు.ఇదే క్రమంలో రామగుండం నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికీ ఐదోసారి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశామని ఆయన స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా తయారు చేసిన ఈ ప్రాంతాన్ని సుందరీకరణం చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.ఇదే క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచనలతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.ప్రధానంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారికి ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.ఇదే క్రమంలో గోదావరిఖని పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు.కొద్ది రోజుల్లోనే వ్యాపార వర్గాలకు అందుబాటులోకి వచ్చే విధంగా నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.ఓవైపు అభివృద్ధికి అడుగులు వేస్తుంటే కాలం చెల్లిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.వారికి ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పారని, అయినప్పటికీ వారి ధోరణి మార్చుకోవడం లేదని అన్నారు. ప్రధానంగా పట్టణ వ్యాపార కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు.కొద్ది రోజులు ఇబ్బందులు ఉన్నప్పటికీ భవిష్యత్తులో మంచి ఫలితాలను చూస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్కరు నేరుగా తమ సమస్యలు చెప్పుకునే వీలుగా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.అలాగే ప్రభుత్వ అధికారులను సైతం అలర్ట్ చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి విషయంలో ఎక్కడ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత..

### -దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

### -రైతులకు స్పింక్లర్ల పంపిణీ..

దేవరకద్ర మార్చి 23 ప్రజా అక్షరం న్యూస్

వ్యవసారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలో ని చిన్నచింతకుంట మండలం దమగ్నపూర్ లో ఆదివారం పలు గ్రామాలకు చెందిన రైతులకు ఎమ్మెల్యే స్పింకర్ల్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రసంగించారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మన ప్రజా అక్షరం డిజిటల్ పత్రిక
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
24 సోమవారం,మార్చి 2025

# భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ చట్టాన్ని అమలు చేయాలి -ఏఐవైఎఫ్

**వలిగొండ మార్చ్ 23 ప్రజా అక్షరం ప్రతినిధి**

వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం భగత్ సింగ్,రాజు గురు, సుఖ్ దేవుల 94 వ వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ పరాయి పాలకులను దేశం నుండి తరిమికొట్టే మహోన్నతమైన పోరాటంలో పాల్గొనడంతో పాటు దేశ యువకులందరికి ఎంతో స్ఫూర్తిదాయకముని అన్నారు. భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ లు తమ చిన్న వయసులలోనే ఉరికంబాన్ని ముద్దాడి ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. వారి త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో అంతటి త్యాగాలు అవసరం లేకున్న , కనీసం తమ హక్కుల కోసమై గలవేత్తవలసిన యువత ఈ దేశంలో యువత పెడదారిన పడుతుందని మద్యం మత్తు డ్రగ్స్, బెట్టింగులకు పాల్పడుతూ చెడు వ్యసనాలకు అలవాటై యువత చిన్న భిన్నం కావలసిన పరిస్థితి ఈ దేశంలో ఏర్పడ్డది. వీటి అన్నింటికీ కారణం యువతకు ఉపాధి లేకపోవడం అందుకే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ ను పార్లమెంట్లో చట్టం చేసి యువతకు ఉపాధి మార్గాలు వేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కనక బోయిన ఆంజనేయులు, సుదగాని మచ్చ గిరి, నలబాల సోమేశ్, నవీన్, పూదూరి నరేష్, బైకాని మల్లేష్, దుంప సంపత్, తదితరులు పాల్గొన్నారు.




# నేడు ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూ

**వలిగొండ మార్చ్ 23 ప్రజా అక్షరం ప్రతినిధి**



సమగ్ర కార్య చరణ ప్రణాళిక 2024-25 సంవత్సరమునకు వికలాంగ కార్పొరేషన్ ద్వారా వలిగొండ మండలమునకు 1 యూనిట్ 50,000 రూ,, లక్ష్యము వచ్చినది, అట్టి ఒక యూనిట్ కొరకు వలిగొండ మండలములోని వికలాంగ లోన్ కొరకు ఓబి ఎంఎంఎస్ ఆన్లైన్ లో ధరఖాస్తు చేసుకున్న అందరూ ధరఖాస్తుదారులకు తేదీ: 24-03-2025 సోమవారం రోజు ఉదయం 11.00 గంటలకు మండల పరిషత్ కార్యాలయములో ఇంటర్వ్యూ నిర్వహించబడును. కావున ధరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ ( ఓబి ఎంఎంఎస్ ,ఆన్లైన్ ఫామ్, సదరం సర్టిఫికేట్ , ఆధార్ కార్డ్ , రేషన్ కార్డ్, విద్యార్హత , ఇతరములు) తో పాల్గొనవలసినదిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దండ జితేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# భగత్ సింగ్ వర్ధంతి,జయంతులను అధికారికంగా నిర్వహించి ,భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

**వలిగొండ మార్చ్ 23 ప్రజా అక్షరం ప్రతినిధి**

భగత్ సింగ్ యొక్క వర్ధంతి,జయంతులను భారత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఆయన యొక్క వీరోచిత పోరాటాన్ని నేటి తరానికి చెప్పేందుకు పాఠ్యాంశాలలో చేర్చాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి లు అన్నారు.అదివారం రోజు షాహిద్ భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించి స్థానిక రేణుకా దేవి,అభయ ఆసుపత్రులలోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వాంతంత్ర కోసం అతి చిన్న వయస్సులో నవ్వుతూ ఉరికంబాన్ని ఎక్కిన విప్లవ యువ కిశోరం భగత్ సింగ్ అనీ,తాను మరణించి శతాబ్దం సమీపిస్తున్న కూడా ఆయన యొక్క త్యాగాల పరిమళాలు నేటికి ఈ దేశంలో విస్తున్నాయనిఅన్నారు. స్వాతంత్రం ఆకాంక్షను బ్రిటిష్ ప్రభుత్వానికి తెలియజేయడం కోసం పార్లమెంటు పైన బాంబును సైతం వేసిన నిజమైన దేశ భక్తుడు భగత్ సింగ్ అనీ అన్నారు.నేడు ఏనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని మతోన్మాదులు మేము నిజమైన దేశభక్తులం అంటూ చెలామణి అవుతున్నారని మతోన్మాదులకు,సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కు మనమిచ్చే ఘనమైన నివాళి అనీ అన్నారు. ఈ కార్యక్రమంలో SFI DYFI నాయకులు మారబోయిన ముత్యాలు,సందీప్,వేముల జ్యోతిబసు,మైసోళ్ల నరేందర్,క్రాంతి కుమార్,ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/మార్చ్ 23 (ప్రజా అక్షరం)**

గంభీరావుపేట మండల కేంద్రంలో జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు పదవ తరగతి పరీక్షా కేంద్రంలో ఉన్నత పాఠశాల బాలురు మరియు బాలికల పరీక్షా కేంద్రాలను ఉన్నత పాఠశాల లింగన్నపేట పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించరు మధ్యాహ్న భోజన కార్మికులకు తగు సూచనలు చేశారు.ఇందులో భాగంగా జిల్లా విద్యాధికారి వెంట మండల విద్యాధికారి ఎస్ గంగారం,విద్యాధికారి సిసి మధు,మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.



# డా.ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**భువనగిరి రూరల్**

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం కుటుంబాలకు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత సామాజికవేత్త బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఉన్న మజీద్ ఏ అబ్దుల్లా వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా సుమారు 110 కుటుంబాలకు నిత్యవసరాలు సరుకులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు గారు మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి గారు మాజీ జడ్పిటిసిలు సుబ్బురి బీరు మల్లయ్య గారు సందెల సుధాకర్ గారు మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్ అతికం లక్ష్మీనారాయణ గారు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నీలం ఓం ప్రకాష్ గౌడ్ గారు భువనగిరి టౌన్ పార్టీ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్బ గాని వెంకట్ గౌడ్ తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మారం సురేష్ అనంతారం మాజీ సర్పంచ్ చిందం మల్లికార్జున్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓరగంటి రమేష్ గౌడ్ కుతాటి సురేష్ వల్లపు విజయ్ కుమార్ పల్లెపాటి రవికుమార్ రాంపల్లి బాతుకు



అశోక్ మరియు మాజీ వార్డు సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు మరియు ముస్లిం మైనార్టీ సోదరీ సోదరిమణులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదల కోసం పోరాటాలు చేపట్టాలి

**:- కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి.**

**గోదావరిఖని మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచుకోవడానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో పోరాటాలను చేపట్టాలని,గుర్తింపు కార్మిక సంఘం-ఏఐటియుసి యాజమాన్యం పైన, ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచుతున్నట్లుగా,స్ట్రక్చర్ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై యాజమాన్యంతో చర్చించినట్లుగా ఏఐటియుసి నాయకులు తెలిపారు.ఆదివారం నాడు గోదావరిఖనిలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి సమావేశం యూనియన్ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, కామ్రేడ్ కే రాజకుమార్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగక కొన్ని సంవత్సరాలు పాటు అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని,వీరి వేతనాలు పెంచడంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందినదని, ప్రస్తుత ప్రభుత్వం మరియు యాజమాన్యం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఎస్ ఐ అమలు చేయాలని, చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను, సెలవులను అమలు చేయాలని,పెనాల్టీ విధానాన్ని రద్దు పరచాలని వారు డిమాండ్ చేశారు. మార్చి 7వ తేదీన సింగరేణి యాజమాన్యంతో సి అండ్ యండి స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశం సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు చొరవతో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు



పెంచాలని, పెండింగ్ లో ఉన్న సమస్యను పరిష్కరించాలని చర్చించినట్లుగా తెలిపారు. ప్రతినెల ఏడవ తేదీ లోపు అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలను చెల్లించాలని,15 శాతం కన్వేయన్స్ వెహికల్ హడహక్ అమౌంట్ విషయం తేల్చాలని,వెహికల్ ట్రాకింగ్ సిస్టం లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని,చట్టబద్ధంగా కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన సౌకర్యాలను అమలు చేయాలని భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలకు కార్యక్రమాలను రూప కల్పన చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటియుసి అధ్యక్షులు బుర్ర తిరుపతి, ప్రధాన కార్యదర్శి.ఎం.డి.అక్బర్ అలీ,యూనియన్ ఇన్ చార్జి ముస్కే సమ్మయ్య, నాయకులు మడ్డి ఎల్లా గౌడ్,యర్రగాని కృష్ణయ్య, క్రిష్టాఫర్,రత్నం, చంద్రమౌళి,గౌస్,జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుంది

**స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయి**

**సీఐ రామ్ లాల్ రాష్ట్ర సైక్లింగ్ లో గోల్డ్ మెడల్ సాధించిన అనూష**

**రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను సన్మానించిన సీఐ రామ్ లాల్**

**నారాయణపేట, మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి ):**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని, పై చదువుల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, సిఐ రామలాల్ అన్నారు. జాతీయస్థాయి సైకిలింగ్, షూటింగ్ బాల్, టెన్నికాయిట్ క్రీడలలో బంగారు పతకాలు, వెండి పతకాలు సాధించిన క్రీడాకారిణులను, క్రీడాకారులను ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన సీఐ రాంలాల్, షూటింగ్ బాల్ అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో శాలువా, మెమెంటో, మెడల్, ప్రశంసా పత్రంతో ఘనంగా సన్మానించి అభినందించారు. సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుతోపాటు క్రీడల్లో ఆడే విధంగా ప్రోత్సహించాలని, క్రీడల వలన మానసిక ఉల్లాసము, సమాజంలో గౌరవం, శారీరకద్రుడత్వము, సంపూర్ణ ఆరోగ్యము కలుగుతాయని, క్రీడల కొరకు ,క్రీడాకారుల కొరకు నా పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. అలాగే బి.గోపాలం విశ్రాంత పి ఈ టి రిటైర్మెంట్ తర్వాత కూడా క్రీడాకారులకు మెరుగైన శిక్షణ ఇస్తూ, స్వంత ఖర్చులతో జాతీయస్థాయి అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు. సన్మాన గ్రహీతలు.... జాతీయస్థాయిలో బంగారు పతకాలు సాధించిన వారు, అనూష ( సైక్లింగ్) అఖిల, శ్రావణి, గాయత్రి, జి. రాజేష్, ఆర్ .స్వప్న, నవ్య శ్రీ, మెగవర్ష, ( షూటింగ్ బాల్) వెండి పతకాలు సాధించిన వారు, పరశు రాములు, కే. సురేష్. అరుణ, కవిత, దేవకమ్మ, రమేష్ కుమార్, నందిని, నారాయణపేట స్వప్న, తెన్నికాయిట్ అఖిల, శ్రీలత, గాయత్రి, ఆర్ స్వప్న, స్వప్న. జి. రమేష్, జాతీయస్థాయి క్రీడలలో పాల్గొన్న వారందరినీ సిఐ రామలాల్ ఘనంగా సన్మానించి ,అభినందించారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ జిల్లా అధ్యక్షుడు సత్య ఆంజనేయులు, కార్యదర్శి రమేష్ కుమార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలం, పీఈటీలు ఆర్. స్వప్న,




దేవకమ్మ ,శ్రీలత ,అనూష, గాయత్రి, తల్లిదండ్రులు జి. శివకుమార్, ఓబయ్య, మధుబాబు, లక్ష్మణ్ ,మేస్త్రి శివకుమార్ ,పిఈటి శ్యాం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# అధికారపక్షంపై విమర్శలు ఆపి ప్రజల సమస్యల పట్ల మాట్లాడాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/మార్చి 23(ప్రజా అక్షరం)**

తెలంగాణ ఎంఎల్ఏ లు వారి యొక్క నియోజకవర్గ అభివృద్ధి నిధుల కోసం,ప్రజల సమస్యల పట్ల అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడతు ఉంటే సిరిసిల్ల యం ఎల్ ఏ మాజీ మంత్రి కేటీ రామారావు సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధికి నిధులను,ప్రజా సమస్యలను ప్రస్తావించకుండా అధికార పక్షం పై విమర్శలు చేసుకుంటూ నియోజకవర్గ సమస్యలను అభివృద్ధిని గాలికి వదిలేసి అసెంబ్లీ వాక్ అవుట్ లకు అధ్యక్షత వహిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యేగా కొన సాగుటకు అనార్హుడని వెంటనే తన పదవికి కేటి రామారావు రాజీనామా చేయాలని భాజపా కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ డిమాండ్ చేశారు. కేటీఆర్ కు ఎప్పుడు అధికారం లోకి రావాలనే ధ్యాస,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ను విమర్శించడం తప్ప ప్రజల సమస్యలపై,నియోజకవర్గ అభివృద్ధి కి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరడం లేదు.అసెంబ్లీ సమావేశాల్లో లక్షల్లో జీతాలు తీసుకుంటూ అసెంబ్లీ కి రాని కేసీఆర్ మరియు నియోజక సమస్యల పట్ల,అభివృద్ధిపై పట్టింపు లేని కేటీఆర్ లు ప్రజలు కట్టబెట్టిన ఎంఎల్ఏ పదవుల నుండి వైదొలగి రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణ చెప్పాలని ఒక ప్రకటనలో తెలిపారు.



# లోక కళ్యాణం కోసమే గోమాత కల్యాణం.....

**- గోమాత ఆదరణతో సకలదేవుల పూజ ఫలం.... - సనాతన ధర్మ ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపం..... - ఏప్రిల్ 4న అంబాత్రయ క్షేత్రంలో గోమాత కళ్యాణం - హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాక - శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి**

**నారాయణపేట, మార్చి 23**

**( ప్రజా అక్షరం ప్రతినిధి):**

సనాతన ధర్మ ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపమని, లోక కళ్యాణం కోసమే గోమాత కల్యాణం నిర్వహించడం జరుగుతుందని, గోమాత ఆదరణతో సకలదేవుల పూజ ఫలం సఫలీకృతం అవుతున్నారూ బీజ్వార్ అంబాత్రేక్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామిజీ.మక్తల్ నియోజకవర్గం ఊట్కూరు మండల పరిధిలోని బీజ్వార్ గ్రామంలో వెలిసిన అంబాత్రయ క్షేత్రంలో ఏప్రిల్ 4వ తేదీన గోమాత కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని, ఇట్టి కార్యక్రమానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాబోతున్నారని బీజ్వార్ అంబాత్రేక్షేత్రం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి జీ తెలిపారు. ఈ సందర్భంగా అంబాత్రయ క్షేత్రంలో విలేకరుల సమావేశంలో స్వామీజీ మాట్లాడుతూ లోకకళ్యాణం కోసం గోమాత కళ్యాణం కార్యక్రమం ఐదవ సారి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి అన్నారు. 2021 లో మొదటిసారి గోమాత కల్యాణం నిర్వహించమన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన శుక్రవారం ఉదయం 9 .9 నిమిషాలకు 5 వ సారి నిర్వహించనున్న గోమాత కల్యాణానికి వధువు పేరు అరుంధతి వరుడు పేరు వశిష్ట వధూవరులకు గోమాత కళ్యాణం జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉన్నతాధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కు ఆహ్వానం అందజేయడం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మం ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపమని గోమాత ఆరాధనతో సకల దేవుళ్ళ పూజ ఫలం లభిస్తుందని తెలిపారు. కావున హిందూవు బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని స్వామీజీ కోరారు.





# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను కలిసిన మాల మహానాడు నాయకులు

**వలిగొండ మార్చ్ 23 ప్రజా అక్షరం ప్రతినిధి**

ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను ఆదివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో మాలమహా నాడు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేతో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగ్ రావు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# యువత మత్తు పదార్ధాలకు బానిస కావొద్దు

**- డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

**బి ఆర్ ఎస్ యువ నాయకులు, జె వై జి ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్**

**యాదాద్రి భువనగిరి జిల్లా, మార్చి 23:**

భారతదేశ భవిష్యత్తు యువత పైన ఉందని యువత మాదకద్రవ్యాలు గంజాయి లాంటి మత్తు పదా ర్థాలకు బానిసలు కావొద్దని మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపనకు కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జడల యశిల్ గౌడ్ ప్రతిఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో డ్రగ్స్ దుర్వినియోగం పెరుగుతున్న సమస్యగా మారిందని ఇది వ్యక్తులకే కాకుండా కుటుంబాలు సమాజాన్ని కూడా ప్రభావితం చేస్తున్న దాన్ని యువత ముఖ్యంగా డ్రగ్స్ వాడటం వలన తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూ మానసిక స్థిరత్వం కోల్పోవడమే కాకుండా నేరాల పెరుగుదలకు కూడా నేరాల పెరు గుదలకు కూడా కారణమతున్నారని చెప్పారు. వీటికి దూరం గా ఉన్నప్పుడే మంచి పౌరు లుగా ఎదుగుతారని ఆయన పిలుపుని చ్చారు, ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుం టున్నారని, క్షణికా ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని ఒకసారి అలవాటు అయితే అది వ్యసనంగా మారుతుంది అని మత్తుకు బానిసలు కావద్దని యువతకు ప్రతి ఒక్కరికి ఆయన సూచించారు. ప్రభుత్వాలు డ్రగ్స్ గంజాయి పై ఉక్కు పాదం మోపాలని కోరారు. గంజాయి సరపర చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.




# మల్కాజ్గిరి లో పలు నూతన పవర్ బోర్ లకు ఎం. పి లాడ్స్ నిధులు కేటాయింపు

**- మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్**

**మల్కాజిగిరి బీమార్చి23 ప్రజా అక్షరం న్యూస్**

మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ పలువురు స్థానిక మహిళలు, బీజేపీ నేత సునీల్ యాదవ్ తో కలిసి ఆదివారం ఎం. పి ఈటల రాజేందర్ని కలిశారు. ఇటీవల పలు ప్రాంతాల్లో బోర్లు ఎండి పోవడం తో శ్రవణ్ దృష్టికి సమస్య ను స్థానికులు తీసుకు రావడం జరిగింది.దీనితో ఎం. పి ఈటల దృష్టికి తీసుకు వెళ్లి నూతన బోర్ల కోసం నిధులుకోరగా వెంటనే వారు స్పందించి వారి నిధుల నుండి నాలుగు బోర్లు వెయ్యమని కలెక్టర్ కార్యాలయానికి పంపారు. ఓల్డ్ మల్కాజ్గిరి, సర్దార్ పటేల్నగర్, భగత్ సింగ్ నగర్,హరిజన బస్తీ తదితర ప్రాంతాల్లో పవర్ బోర్లు వేయుటకు ఆదేశాలు జారీ చేసారు. ఈ రోజు స్వయంగా ఈటల చేతుల మీదుగా దాని ప్రతిని స్థానికులు అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఈటలకి మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి సునీల్ యాదవ్,రాంలీల ఇందిరా, ఆటలక్క,వైష్ణవి, సుభాషిణి, ప్రేమ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


EATALA RAJENDER
MEMBER OF PARLIAMENT (LOK SABHA),
MALKAJGIRI, TELANGANA
CHAIRMAN:
• Joint Committee on Offices of Profit (18th Lok Sabha)
MEMBER:
• Standing Committee on Chemicals and Fertilizers

H.No. 7-155/5, Pudur Village, Medchal
Malkajgiri District, Telangana.
Pin Code - 501 401.
Mobile: +91 98492 24411,
+91 85888 66666
Email: rajendareatala@gmail.com
eatala.rajender@sansad.nic.in

Lr.No.42/MPLADS/MALKAJGIRI PC/2024-25, Dated: 21.03.2025

To,
The District Magistrate and Collector,
MEDCHAL - MALKAJGIRI.

Sir,

Sub: - Recommendation of work under MPLADS – Sanction – Req. – Reg.


I recommend ... MPLADS funds of 20...

| Sl. No. | | | |
|---|---|---|---|
| 1. | Drilling of Borewell with Motor in Opp. Lane to Mahankali Temple, Old Malkajgiri, Near Old Borewell Tank, Malkajgiri Division, Ward No. 140, Malkajgiri Circle – 28, Secunderabad Zone, Medchal Malkajgiri District. | Gen. | 4,00,000/- |
| 2. | Drilling of Borewell with Motor near Gouda Smashanavatika, New Vidhyanagar/ Bhagat Singh Nagar, SC Basthi, Malkajgiri Division, Ward No. 140, Malkajgiri Circle – 28, Secunderabad Zone, Medchal Malkajgiri District. | SC | 4,00,000/- |
| 3. | Drilling of Borewell with Motor in Sardar Patel Nagar Community Hall, Malkajgiri Division, Ward No. 140, Malkajgiri Circle – 28, Secunderabad Zone, Medchal Malkajgiri District. | SC | 4,00,000/- |
| 4. | Drilling of Borewell with Motor in Harijana Basthi, Near Ambedkar Bhavan, Malkajgiri Division, Ward No. 140, Malkajgiri Circle – 28, Secunderabad Zone, Medchal Malkajgiri District. | SC | 4,00,000/- |
| | | Total | 16,00,000/- |

The technical, financial and administrative sanction for the above works may be issued after they have been duly scrutinized. The sanctioned works should be undertaken and completed as per the provisions of the MPLADS Guidelines. I may please be kept informed of the sanction and the progress of the works.

Thanking you,

(EATALA RAJENDER)



# బీసీలకు 42% పంచాయతీరాజ్ రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే!!

రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మరోసారి ఏ మార్చి మోసం చేసి ప్రయత్నం చేస్తుందని స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే ప్రక్రియను బట్టి చెప్పవచ్చును. రాజ్యాంగం లోని 73, 74 వ సవరణలో పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఆయా వర్గాల జనాభా నిష్పత్తి ప్రకారం పెట్టాలని స్పష్టంగా ఉంది .పంచాయతీరాజ్ సంస్థల రిజర్వేషన్లను 42 శాతానికి బీసీలకు పెంచుతామని చెప్పి అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని చెప్పడం బీసీలను మోసం చేయడం ఏం మార్చడమే అవుతుంది . రాజ్యాంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం పంచాయతీరాజ్ సంస్థల్లో రిజర్వేషన్లు పెంచుకునే అధికారము హక్కులు బాధ్యత కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి కలవు .విద్యా, ఉద్యోగ , రాజకీయ,రంగాలలో ప్రాతినిధ్యం కోసం జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించుకోవచ్చును. ప్రజా పాలన ప్రభుత్వం దేశ చరిత్రలో ఎవరు చేయని విధంగా కుల గణన చేసి గొప్పలు చెప్పి స్థానిక సంస్థల్లో ,విద్యా ,ఉద్యోగాల్లో, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి ఇప్పుడు అ బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపమని చెప్పడం ఆయా వర్గాలను మోసం చేయడమే అవుతుంది. కుల గణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ఉన్నప్పటికీ ఈ ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని చెప్పవచ్చు. ముఖ్యంగా కులాల జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తే రిజర్వేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. డెడికేటెడ్ బీసీ కమిషన్ శాసనబద్ధమైన లెజిస్లేటర్ కమిటీ సిఫారసు చేసినందున బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన న్యాయపరమైన సమస్యలు కూడా తలెత్తి అవకాశం లేదు .సామాజిక రిజర్వేషన్లను సాధారణంగా జనాభా ప్రాతిపదిక ఇస్తారు .ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన ఇస్తున్నారు. బీసీలకు కూడా ఇదే సిద్ధాంతాన్ని అమలు చేసినట్లయితే ఎలాంటి సమస్యలు రావు. సమాజంలో ఆర్థిక ,విద్యా ఉద్యోగ ,పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి బీసీలలో చదువుకునే వారి సంఖ్య పెరిగింది పోటీ పెరిగింది పెరిగిన అవసరాల దృశ్య బీసీ రిజర్వేషన్లు కూడా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది .జనాభా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వడం సహజ న్యాయ సూత్రం. అంతేకాకుండా బీసీలకు రిజర్వేషన్లను పెంచిన ఏ ఇతర కులాలు వ్యతిరేకించవు .ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ విధానం వల్ల అగ్రవర్ణాల్లో ఉన్న పేదలకు కూడా న్యాయం జరుగుతుంది. కావున బీసీ రిజర్వేషన్లు పెంచడం ద్వారా ఏ వర్గాలకు ఏ కులాలకు అన్యాయం జరగదు. వారు కూడా వీటిని సమర్థిస్తారు. ముఖ్యంగా పారిశ్రామికరణ ,ప్రపంచీకరణ ,సరళీకృత ,ఆర్థిక ,విధానాల వల్ల బీసీ కులాల్లో ఉన్న చేతివృత్తులు దెబ్బతిని రోజు రోజుకు పనులు సన్న గీ ల్లు తున్నాయి .కొన్ని కులాల కు రకమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వృత్తులు మానుకొని విద్యా ,ఉద్యోగ ,రంగాల్లో తమ జనాభా నిష్పత్తిలో చేరుకోవాల్సిన చారిత్రక సమయం ఆసన్నమైనది. అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రజా ప్రభుత్వం ఈసారి జరిగే పంచాయతీరాజ్ స్థానిక సంస్థల్లో కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి బీసీలపై వారుకున్న చిత్తశుద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. 42 శాతం బీసీల రిజర్వేషన్లు పెంచుతామని అసెంబ్లీ ఆమోదం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని పంపడం చేతులు దులుపుకోవడం రిజర్వేషన్లు పెంచాలన్న చిత్తశుద్ధి లేదని అదే గనుక జరిగిన! పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ కులాలను రాజకీయ చైతన్యపరిచి చేసి పోరాటం చేసి ప్రభుత్వం మెడల్పుంచాల్సిన బాధ్యత బీసీ సంఘాలు మరియు నాయకుల పైన ఉన్నది. ఈ ప్రభుత్వం వెంటనే ఈ అసెంబ్లీ సమావేశాల్లోపు ఆ బిల్లును ఆమోదించి చట్టబద్ధత కల్పించి న్యాయం చేయవలసింది. ఇకనైనా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల బిల్లును ఢిల్లీకి



పంపామనకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా విధిగా వెంటనే అమలుపరచాల్సిందే. అదేవిధంగా రాజ్యాంగం లోని ఆర్టికల్ 340 ప్రకారం జాతీయస్థాయిలో అనగా చట్టసభల్లో అసెంబ్లీ పార్లమెంట్లో చట్టం చేసి బీసీ రిజర్వేషన్లు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది వాటిని కూడా అమలు చేయాలని బీసీ ప్రజల చిరకాల ఆకాంక్ష.

విశ్లేషణ : కూనురు శ్రీనివాస్ గౌడ్.

# సి.పి.ఐ. ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్ ల వర్ధంతి .

**మల్కాజిగిరి బీమార్చి 23 ప్రజా అక్షరం న్యూస్**

సి.పి.ఐ. మల్కాజ్గిరి మండల సహకార దర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన అధ్యక్షతన భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని వినాయక్ నగర్ సిపిఐ పార్టీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఐ మల్కాజ్గిరి మండల కార్యదర్శి యాదయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వతంత్రం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని బ్రిటిష్ ప్రభుత్వం కూకటి వేళ్ళతో పెళ్లగించడానికి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారు వారిలో గుర్తుండిపోయే మహానుభావుడు సాహిద్ భగత్ సింగ ఆయన పేరు వింటే భారతీయుల యువత రక్తం ఉద్రేకంతో ఉప్పొంగుతుందని గొప్ప విప్లవకారుడిగా స్వతంత్ర సమరయోధుడిగా చరిత్రలో ఆయన నిలిచిపోయారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏ ఏ అశోక్ జె రాములు ఏ నిరంజన్ గౌడ్ ఎస్ కె అజీజ్ ఆర్ వెంకటేష్ గౌడ్ కె ప్రభాకర్ ఎండి యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత ఆరోగ్య మెడికల్ క్యాంప్

**:- ఎన్టిపిసి, సిఎస్ఆర్ అండ్ రోహిణి ఫౌండేషన్ సహకారంతో**

**గోదావరిఖని మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని14వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్ ప్రాంత ఆవరణలో కందుల సతీష్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి సీఎస్ఆర్ అండ్ రోహిణి ఫౌండేషన్ సహకారంతో ఉచిత ఆరోగ్య మెడికల్ క్యాంప్ గొంతు మరియు దంత రక్తపోటు తనిఖీ, మధుమేహం, ఓవరాల్ క్యాన్సర్ సంబంధించిన వైద్యుల బృందంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కందుల సతీష్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ఈ ప్రాంత ప్రజల కోసం వారు ఎప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో మారుమూల ప్రాంతాలకు సంబంధించిన ఏరియాలలో సిఎస్ఆర్ ద్వారా ఉచిత క్యాంపులు ఏర్పాటు చేయించడం జరుగుతుంది.ఈ ఉచిత క్యాంప్ ల ద్వార వారి అనారోగ్య సమస్యలని గుర్తించి వారికి సరైన ట్రీట్మెంట్ ఇప్పించే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.లక్ష్మీపురం ప్రాంతంలో 200 మంది పైగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన మందులు మరియు దంతాలకు సంబంధించిన కోల్గేట్ పేస్ట్ అండ్ బ్రష్ సంబంధించిన కిట్ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమ




నిర్వహణకు సహకరించిన ఎన్టీపీసీ సిఎస్ఆర్ అండ్ రోహిణి ఫౌండేషన్ కు 14వ డివిజన్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎం. మాధవరావు, సందవేణి శ్రీనివాస్, సంతోష్ ,సునీల్, శ్రీనివాస్ ,రాజేందర్,మెంద మహేందర్, పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

**బచ్చన్నపేట మార్చి 23 (ప్రజా అక్షరం):-**

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో బెల్లంకొండ వెంకటేష్, రామగళ్ళ అశోక్, కొమ్ము శిరీష, కర్రే మమత, కోలుగురి శ్రీలత, గంధం మల్ల నరసింహ స్వామి,బావడ్లపల్లి సంపూర్ణ జంగటి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి :

**చిట్యాల, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

దేశ స్వాతంత్ర్యం కోసం ఉరితాళ్ళను ముద్దాడిన విప్లవ వీరుడు కా, భగత్ సింగ్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు.చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం మహనీయుల విగ్రహాల సెంటర్లో సిపిఎం,డివైయఫ్ఐ, యస్ యఫ్ ఐ ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బారీ మోటార్ సైకిల్ ర్యాలీ , బహిరంగ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ, బ్రిటీష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా చిన్న వయసులోనే స్వాతంత్రం కోసం దేశ వ్యాప్తంగా పోరాట స్ఫూర్తిని రగిలించిన భగత్ సింగ్,రామ్ గురూ,సుఖ్ దేవ్ ల దైర్య సాహసాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా వయసుతో నిమిత్తం లేకుండా స్నేహ సంబంధాలు పెంపొందించే విద్యార్థినీ విద్యార్థులు, యువతీ, యువకులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ వలసిన పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల పార్టీ నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, లడే రాములు,నెలికంటి నర్సింహా, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా, గుడిసె లక్ష్మినారాయణ,డివైయఫ్ఐ నాయకులు పంది నరేష్, మెట్టు పరమేష్,వడ్డగాని మహేష్, పాలమాకుల అర్జున్,జిట్ట రమేష్, కిరణ్,సాయి, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పార్వతమ్మ,దేశబోయిన లింగస్వామి, కోనేటి రాములు, ఇద్దయ్య , నాగయ్య,మారయ్య, సురేష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జన్మదిన వేడుకలు :

**చిట్యాల మార్చి 23 ప్రజా అక్షరం (ప్రతినిధి):**

చిట్యాల మున్సిపల్ కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరగిరి ప్రియతమ్ జన్మదిన వేడుకలును ఎస్సీ డిపార్ట్మెంట్ డిస్టిక్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . శ్రీ కనకదుర్గ అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రియతమ్ నివాసానికి వెళ్లి కేక్ కట్ చేసి టపాసులు పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోడ ప్రభాకర్ పెరికి , హరి ప్రసాద్ పెరికి, ఆంజనేయులు , కురుపాటి గణేష్ , మేడి శ్రీను, చిరుమర్తి ఉపేందర్, రాజు, కొడతల నాగరాజు , గద్దిపాటి రమేష్ , చింత విజయకుమార్ , బోడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రీరామనవమి కళ్యాణ తలంబ్రాల వడ్ల గిల్లింపు కార్యక్రమం:

**చిట్యాల, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి):**

చిట్యాల పట్టణంలోని స్థానిక శివాలయంలో ఆదివారం చిట్యాల ఆర్యవైశ్య సంఘం మహిళ అధ్యక్షురాలు బెలిదే నర్మద ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ మహోత్సవములకు ఉపయోగించు తలంబ్రాల వడ్ల గిల్లింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షురాలు పందిరి గీత, జిల్లా కోశాధికారి వనమా హైమా అరుంధతి, జిల్లా ఉపాధ్యక్షురాలు బుద్ధ విమల, నాయకురాలు పందిరి అరుణ, వేలుపల్లి నాగమ్మ, దేవి కవిత జ్యోతి, వనపర్తి రాధా, విజయ, బోనాల పద్మ భాను, లక్ష్మీ,, దివ్య ,రాజేశ్వరి మాధవి, బూరుగు ఉష, అర్చన, రజిని, కల్పన తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలేల విగ్రహ

## భూమి పూజ కార్యక్రమం

**రామన్నపేట మార్చి 23 (నోముల శంకర్)**

రామన్నపేట మండలం మునుపంపుల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాల భూమి పూజ కార్యక్రమం లో మునిపంపుల గ్రామ పెద్దలు, పౌరులు, మునిపంపుల ఎంప్లాయిస్ రిటైరీస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు

**ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొరకు భూ పరిశీలన**

**విద్యార్థుల విద్య భవిష్యత్తును మార్చే విధంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్**

**ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**

**నారాయణపేట, మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):**

నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందడుగు వేస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదివారం ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కొరకు నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణంలోని స్టేజ్ 2 పంప్ హౌస్, గోలపల్లి శివారు ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యావ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించిన తమ అధినేత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మించతలపెట్టిన విషయము విధితమే అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాల్లో ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టడం జరిగిందని తెలిపారు . కాగా.. వర్గ, వర్ణ, మత భేదాలేవీ లేకుండా సమాజంలోని విద్యార్థులంతా ఒకేచోట.. కార్పొరేటే విద్యాసంస్థలకు ధీటుగా నాణ్యమైన విద్యను అందించే ప్రయత్నంలో భాగంగానే.. ఈ ఇంటిగ్రెటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నట్టు ఆయన తెలిపారు . ఒక్కో స్కూల్ నిర్మాణానికి రూ.26 కోట్లు ఖర్చు చేయనుందన్నారు. తమ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యార్థుల విద్యా ప్రమాణం మార్చే విధంగా ఉండబోతున్నాయని తెలిపారు. అన్ని హంగులతో నిర్మించి తలపెట్టిన ఇట్టి స్కూళ్లలో చదువుకునే విద్యార్థులు ఎంతో అదృష్టవంతులని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మాజీ ఎంపిటిసి కోళ్ల వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్, కావాలి తాయప్ప కావాలి ఆంజనేయులు, కట్ట సురేష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.





# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్సింగ్





**గోదావరిఖని మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న అహలె హదీస్ ఈద్గా లో రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ పాల్గొని ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. మత పెద్దలకు పండ్లను తినిపించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు కోట్లతో ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను ఏర్పాటు చేశామని,రామగుండం నియోజకవర్గం లో ఉన్న ప్రతి ఒక్క కబ్రస్థాన్ మరియు ఈద్గా ను అభివృద్ధి కోసం 8 కోట్లు కేటాయించామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనారిటీ సోదరులకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులను కేటాయించాం.రాబోయే కాలంలో మైనారిటీలలో పేదలకు ఇండ్లు, కనీస సౌకర్యాలను కల్పించే విధంగా ముందుకు పోతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కుమారస్వామి రామగుండం నియోజవర్గం మస్జిద్ కమిటీ పెద్దలు, మైనారిటీ కుటుంబ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటున్న సమయంలో తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు.

**2004-05 అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం.**

**శామీర్ పేట్, మార్చ్23**

**( ప్రజా అక్షరం ) :-**

మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండలంలోని అలియాబాద్ గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-05 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకునే సమయంలో వారు చేసిన అల్లర్లను ఆనాటి చిలిపి ఆటలు, పాటలు గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి సందడి చేశారు. ఈ అపూర్వ సమ్మేళనానికి తూ%శీ%కుంట పరిధి లోని సమ్మర్ గ్రీన్ రిసార్ట్ వేదిక అయింది. శామీర్ పేట మండల పరిధిలోని అలియాబాద్ గ్రామంలో గల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2004 - 05 పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులతో పాటు ఆనాడు పాఠాలు బోధించిన అధ్యాపక బృందం పాల్గొన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఉపాధ్యాయులను పూలమాలలు, మెమో%శీ%టో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. భావి తరాల భవిష్యత్ కోసం బాటలు వేస్తూ ఎంతో మందిని ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ప్రోత్సహించిన అధ్యాపక బృందాన్ని గౌరవించి ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు తమకు పాఠాలు బోధించి, వారు చూపిన బాటలో పయనించి తాము ఇప్పుడు ఈ స్థితిలో ఉన్నామని పలువురు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక గొప్ప స్థానంలో చూడాలన్నదే అటు



తల్లిదండ్రులు, ఇటు ఉపాధ్యాయుల కల అని వారన్నారు. అయితే వారి బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దడం కోసం ఒక్కోసారి ఉపాధ్యాయులు కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆనాటి అధ్యాపకులు తమ మనసులోని మాటలను విద్యార్థులకు వివరించారు. అయితే ప్రస్తుతం విద్యార్థులందరినీ చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని పలువురు సంతోషం వ్యక్తంచేశారు. కాగా ప్రతి సంవత్సరం కూడా ఏదో ఒక సందర్భంలో కలుసుకోవాలని పూర్వ విద్యార్థులంత కూడా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, ప్రసన్న లక్ష్మీ, ప్రసన్న దేవి, లాలయ్య, సత్యనారాయణ, మల్లేష్, ఉదయ్ కుమార్, విజయలక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

**పి డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్,సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్. కిరణ్ లు**

**నారాయణపేట, మార్చి 23**

**ప్రజా అక్షరం ప్రతినిధి ):**

షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలనీ పి డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్, సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్. కిరణ్ లు పిలుపునిచ్చారు.షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవుల 94వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి అజయ్ అధ్యక్షాత వహించగా పి డీ ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్,సి పి ఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఎస్. కిరణ్ లు ముఖ్య వక్తలు గా పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్లు తెంచి భారత దేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర, స్వేచ్ఛ, సమానత్వం కాంక్షించిన ఉరికంబానీ ముద్దాడి ప్రాణాలనే తృణాప్రాయంగా అర్పించారు అన్ని అన్నారు. నేడు దేశాని పాలిస్తున్న పాలకులు చదువుకున్న వాళ్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా నిరుద్యోగులు గా నిలబెట్టి మతాల, కులాల పేరుతో గొడవలు రాజేసి నిందితులుగా తయారు చేస్తున్నారు. కాబట్టి దేశ ప్రజలు అలోచించి మన యువకులకు భగత్ సింగ్ స్ఫూర్తి నింపి సరైనా మార్గం లో నడిపించాలని అన్ని అన్నారు. ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ, యువత అమెరికా వెలితే ట్రంప్ సంకెళ్ళతో పశువులతో మాదిరిగా దేశంలో వదిలి వెలితే మన ప్రధాన మంత్రి దేశభక్తి ఏమైందో ఆలోచించాలి అన్ని అన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారు, మరి ఇప్పటికి ఎక్కడ కూడా ఉద్యోగాలు భర్తీ చేయకుండా కాలయాపన చేసి దేశంలో నిరుద్యోగ రెట్ రోజురోజుకు పెరిగిపోతుంది. మరి ఎందుకోసం భర్తీ చేయడం లేదో మనం ఆలోచించాలి.ఈ కుహనా దేశభక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన బాధ్యత నేటి యువత, విద్యార్థి, ప్రజల మీద ఉంది. భగత్ సింగ్ స్ఫూర్తి ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పి డీ ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సంధ్య,







జిల్లా నాయకులు అజయ్ గోపి, నాయకులు జ్యోతి వెంకటేష్, స్వాతి, పౌర్ణమి, నాని రాజు తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తి సర్దార్ భగత్ సింగ్

:- భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘనంగా నివాళులు.

**గోదావరిఖని మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

స్వాతంత్ర సమరయోధుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖనిలో అఖిల భారత యువజన విద్యార్థి సమాఖ్య( ఏఐవైఎఫ్- ఏఐఎస్ఎఫ్ ) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో సర్దార్ భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక భాస్కరరావు భవన్ నుండి చౌరస్తా వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్,జిల్లా మాజీ కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్, సిపిఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఆరెల్లి పోశం మాట్లాడుతూ "స్వాతంత్ర సంగ్రామంలో ఉరితాడును ముద్దాడిన యోధుడు సర్దార్ భగత్ సింగ్ అని అతని జీవితం ఎంతోమంది యువకులకు ఆదర్శమని వారన్నారు. 23 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ పాలకుల వెన్నులో వణుకు పుట్టించే విధంగా పార్లమెంట్ పై బాంబు వేసి తన స్వతంత్ర కాంక్షను తెలియజేసిన ధీరుడు కామ్రేడ్ సర్దార్ భగత్ సింగ్ అని అంతేకాకుండా స్వతంత్ర సంగ్రామంలో లాలా లజపతిరాయ్, గాంధీజీలు చేసే ఉద్యమానికి ఆకర్షితుడైన భగత్ సింగ్ విద్యార్థి దశనుండే స్వతంత్ర సంగ్రామంలో పాల్గొనడం తో పాటు బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన ధీరుడు భగత్ సింగ్ అని అన్నారు .1931 మార్చి 24 న భగత్ సింగ్ తో పాటు రాజ్ గురూ ,సుఖ్ దేవ్ లను ఉరితీయాలని నిర్ణయించినప్పటికీ అప్పటి చట్టాలకు వ్యతిరేకంగా 23న రాత్రి ఆ ముగ్గురిని ఉరితీసి ముక్కలుగా నరికి సట్లైజ్ నదిలో కలపడం జరిగిందని దాన్ని నిరసిస్తూ ఆనాడే వేలాది మంది ప్రజలు ఆ రాత్రంతా కాగడాలతో జైలు పరిసరాలను ముట్టడించారని వారు తెలిపారు. బ్రిటిష్ పాలకుల క్షమాభిక్షను తన అరికాలితో తన్ని ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్ను పక్కనబెట్టి బ్రిటిష్ పాలకుల క్షమాభిక్ష పై బయటికి వచ్చి వారి అడుగులకు మడుగులొత్తిన సావర్కర్ జీవిత చరిత్రను ఈరోజు పాఠ్యపుస్తకాలో చేర్చడం దుర్మార్గ చర్యని అన్నారు భగత్ సింగ్ వర్ధంతి



సందర్భంగా దేశవ్యాప్తంగా భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేసి ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించాలని,అలాగే భగత్ సింగ్ ను స్వాతంత్ర సమరయోధుడు గా గుర్తించి ఆయన జయంతి,వర్ధంతి లను ప్రభుత్వమే నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న విద్యార్థి యువత భగత్ సింగ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మత చాందసవాద రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రస్తుతం దేశ యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మరియు బెట్టింగ్ యాప్లకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కాగడాల ప్రదర్శన ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మనస్ కుమార్, రంగు శ్రీను,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం, తాళ్లపల్లి సురేందర్ మడికొండ ఓదామ్మ ఆసాల రమ శనిగరపు చంద్రశేఖర్ రాణవేణి సుధీర్ కుమార్, పడాల కనకరాజ్, మల్లేష్, గుడిసెల నరేష్, సోహెల్, వెంకట్ రెడ్డి, భాస్కర్, నాగరాజు, రేణుక, తిరుమల , ఏడుకొండల రాజమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్

**రామన్నపేట మార్చి 23**

తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు25నచలో హైదరాబాద్ లో ఇంద్ర పార్క్ దగ్గర జరిగే ధర్నాను జయప్రదం చేయండి ఈరోజు రామన్నపేట మండలంలోని ఎంపీడీవో గారికి మెమోరాన ఇవ్వడంజరిగింది జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం గారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గ్రామాలలో పరిశుభ్రం చేసే ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల చిత్తశుద్ధితో ఆలోచన చేయాలని న్యాయమైన కోరికలు గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని 51 జీవాన్ని రద్దు చేయాలని ఈఎస్ఐ బీమా సౌకర్యాలు కల్పించాలని కరోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని సహాయ పంచాయతికార్యదర్శులు నియమించాలనీ తదితర సమస్యల పరిష్కారం కై 25 న హైదరాబాదులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని మనవి ఈ కార్యక్రమంలో ఉప్పునూతల నరసింహ చిన్నలచ్చి స్వామి మంటి అంజయ్య నాగరాజు కొండగడప నవీన్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు రామన్నపేట మండల కమిటీ మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్యా మండల ప్రధాన కార్యదర్శి నకరేకంటి రాము




# డి-ఈసి కంపెనీలో ఇద్దరు యువకులు మృతి:

**చిట్యాల మార్చి 23**

**ప్రజా అక్షరం ప్రతినిధి):**

ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగులుగా పనిచేసే ఇద్దరు యువకులు అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది . తెలిసిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఏపూరు గ్రామ పరిధిలోని డిఈసి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐటిఐ పూర్తి చేసి అప్రెంటిస్ కోసం కంపెనీలో ట్రైనింగ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న యువకులు మధ్యాహ్నా సమయంలో కంపెనీ ఆవరణంలో ఉన్న పాతబావి వద్దకు ఈత కొట్టడానికి వెళ్లారు . అనంతరం ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి అందులో పడి మునిగిపోతుండడంతో అతని బయటికి తీసే ప్రయత్నంలో మరొక వ్యక్తి కూడా నీళ్లలో పడి మృతి చెందినట్లు తెలుస్తుంది . సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి దర్యాప్తు చేస్తున్నారు . యాజమాన్యం కంపెనీ గేట్లు మూసివేసి ఎవరిని లోనికి అనుమతించడం లేదు. దీంతో యువకుల మృతి పై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి . ఈ కంపెనీలో సుమారు 800 నుంచి 1000 మంది దాకా పనిచేస్తారని సమాచారం. మృతి చెందిన యువకులు నల్గొండ మండలం మూసంపల్లికి చెందిన నలుపు రాజు నవీన్ (20) మరొకరు సూర్యాపేటకు చెందిన చింతపల్లి రాఘవేంద్ర (20) గా గుర్తించడం జరిగింది . సంఘటన సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది . కంపెనీ యాజమాన్యం తప్పిదమేనా?కంపెనీలో సరియైన చర్యలు తీసుకొక పోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు




ఆరోపిస్తున్నారు . కంపెనీలో పని చేస్తున్న సుమారు 800 నుంచి 1000 మంది కార్మికులు నిత్యం ఏదో ఒక ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ ,కంపెనీ యాజమాన్యం సక్రమంగా స్పందించడం లేదని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు . కంపెనీ యాక్ట్ రూల్స్ ప్రకారం తీసుకోవాల్సిన చర్యలు కూడా తీసుకోవడం లేదని నామమాత్రంగానే ఉంటున్నాయని కార్మికులు చెబుతున్నారు . దీనిపై సంబంధిత అధికారులు పూర్తి విచారణ చేసి కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు...

# జిల్లా స్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ప్రతిభ చాటిన

## మక్తల్ మైనార్టీ గురుకుల స్కూల్ విద్యార్థులు

**నారాయణపేట, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

నియోజకవర్గ కేంద్రమైన మక్తల్ పట్టణం లో ఆదివారం నాడు జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో డ్రాగన్ చోటో ఖాన్ కరాటే డు స్పోర్ట్స్ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఇందులో మైనార్టీ గురుకుల స్కూల్ విద్యార్థులు అయినా నవ్య శ్రీ, షాహిన్, గహన శ్రీ, కే.సహస్ర, ఎన్. వైష్ణవి, వజియా, భవిత, శ్రీవాణి, భువనేశ్వరి, అవంతిక, మహేశ్వరి, యాస్మిన్, రూప, మినహాజ్, సీరిన్, దివ్యశ్రీ, కీర్తన, మీనాక్షి, నాగశ్రీ, ప్రత్యక్ష, ఎల్లో, గ్రీన్, ఆరెంజ్,బ్లూ, మెరూన్, బ్రౌన్ బెల్టను వారి క్రీడా స్ఫూర్తి కనబరిచి బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరాటే వ్యవస్థాపకులు శాలం బిన్ ఉమర్ బస్రావి కరాటే చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్, అంజన్ ప్రసాద్, విజయ్ కృష్ణ. ఇందుకు కృషి చేసిన కరాటే మాస్టర్ ఎస్.మౌనిక కు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎలిజబెత్ రాణి కరాటే ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఇందుకు కృషిచేసిన ఎస్.మౌనిక మాస్టర్ ను ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎలిజిబిత్ రాణి మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల మానసిక ఉల్లాసం శరీర దృఢత్వం, జ్ఞాపకశక్తి పెరుగుతుందనీ, ముఖ్యంగా ఆడపిల్లలకు ఆత్మరక్షణకు కరాటే ఎంతో అవసరమవుతుందని ప్రిన్సిపాల్ ఎలిజబెత్ రాణి తెలిపారు.



# పోరాటాల ద్వారానే దోపిడీ,పీడన నుండి విముక్తి

## సీపీఎం, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు

**నారాయణపేట, మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి ):**

ప్రజా పోరాటాల ద్వారానే పీడిత ప్రజలకు దోపిడీ పీడనల నుండి విముక్తి జరుగుతుందన్న భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు ప్రజలకు పిలుపు ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తాలో సిపిఎం, డి వై ఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో భగత్ సింగ్,రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా భగత్సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్నప్పటి నుంచి లౌకిక భావాలతో విస్తృతమైన ప్రజా పోరాటాల ద్వారా బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కులం మతం ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరినీ సంఘటితం చేసి పోరాడారని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్ర వక్రీకరణలు, విభజన, విద్వేష రాజకీయాలతో బ్రిటిష్ వారిని మించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. నేడు భగత్ సింగ్ ఆశయాలకు భిన్నంగా పాలన నడిపించడమే కాకుండా మళ్లీ భగత్ సింగ్ వారసులం అంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా ప్రజలందరినీ ఐక్య విస్తృత ప్రజా ఉద్యమాల ద్వారా స్వాతంత్రోద్యమ కాంక్షను పెంచారని అన్నారు. ప్రజా పోరాటాలు వ్యక్తితో ప్రారంభమై ఒక వ్యక్తితో ముగిసేవి కాదని సమాజంలో దోపిడీ, పీడన ఉన్నంతవరకు పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్న భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న శ్రమ దోపిడి పీడనలకు, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలు కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు .సామ్రాజ్యవాద యుద్ధాల దోపిడీ పీడన నుండి మానవజాతి సామాజిక వ్యవస్థను నెలకొల్పడమే అంతిమ లక్ష్యంగా జీవితాంతం పోరాడిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల పక్షాన చివరిదాకా నిలిచి సిపిఎం పోరాడుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు, సీనియర్ నాయకులు%శ్రీ% భరత్ కుమార్ డివైఎఫ్ ఐ జిల్లా అధ్యాక్షులు బాలు ఎం నరసింహా ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు నయీం సిపిఎం నాయకులు బి నర్సింలు వాకిటి వెంకటయ్య మంగలి సూర్యప్రకాష్ పుంజనుర్ మహాదేవ్ భాస్కర్



రాఘవేంద్ర వాకిటి అంబరీష్ బాబు బసవరాజ్ భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**బచ్చన్నపేట మార్చి 23 ప్రజా అక్షరం ప్రతినిధి**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలోని జడ్పీపిహెచ్ఎస్ 1993-94 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారంతా తమ జ్ఞాపకాలను, గత స్నేహ బంధాలను, ఆనాటి మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించుకుంటూ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు కోసం ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్నామని చివరకు ఇలాంటి రోజు వచ్చిందని తెలుపుతూ, వారి మిత్రులను మళ్ళీ కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు కోసం కష్టపడి, విజయవంతం చేసిన తమ మిత్రులకు ధన్యవాదాలు తెలుపుకున్నారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే

**గోదావరిఖని మార్చి 23**

**(ప్రజా అక్షరం ప్రతినిధి):-**

సింగరేణి రామగుండం ఏరియా-1 అద్వర్యంలో గోదావరి నది తీర ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ గుడి వద్ద ఈకో పార్కు, రోడ్లు, షేడ్స్, టాయిలెట్స్, సైడ్ వాల్సు, స్నాన ఘట్టాలు, పుష్కర ఘాట్ తదితర మాలిక వసతులను సింగరేణి ద్వారా సుమారు 3 కోట్ల విలువైన పనులను ఆదివారం ప్రారంభించుకోవడం జరిగింది. 98 లక్షలతో జీడికే ఓసి 5 పక్కన ఉన్న కబురస్తాన్ లో పలు మౌలిక సదుపాయాల పనులను ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరియు రామగుండం ఏరియా 1 జిఎం డి. లలిత్ కుమార్ చేతుల మీదుగా భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సింగరేణి ద్వారా ఇటీవల సుమారు 15 కోట్ల రూపాయలతో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం జరిగిందని,రోడ్ల విస్తరణ పనులు, పలు రకాల అభివృద్ధి పనులను కూడా త్వరలో పూర్తి చేసే విధంగా ప్రణాళికలు చేపడుతున్నాము అని తెలిపారు.ఎన్నడ లేనివిధంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి కోసం మున్సిపల్ కార్పొరేషన్ మరియు సింగరేణి ద్వారా అనేక అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే సంవత్సరం ఉన్నందున మన గోదావరి నది తీరంలో ఉన్నటువంటి సమ్మక్క సారలమ్మ గుడిని ఒక పర్యాటక ప్రాంతంగా చేసేలా సింగరేణి ద్వారా పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ప్రాంతాన్ని ఒక పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.వచ్చే ఏడాది నిర్వహించు జాతర అంగరంగ వైభవంగా నిర్వహిస్తామనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళీ స్వామీ,పెద్దెల్లి ప్రకాష్, పొలసాని శ్రీనివాస్, అధికారులు ఎస్ఓటు జిఏం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ కిరణ్ బాబు,జితేందర్ సింగ్, వర ప్రసాద్,





వసంత కుమార్,కుమారస్వామి,రాజు,దుర్గ ప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం

**నారాయణపేట, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి  ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ సన్నాహక సమావేశం విజయవంతమైంది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక శాసనసభ్యురాలు  డా. పర్ణికా రెడ్డి , మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి , నారాయణపేట నియోజకవర్గ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహాత్మ గాంధీ గారి గౌరవాన్ని తగ్గిస్తూ పలు పార్టీలు చేస్తున్న కార్యక్రమాలు, అదేవిధంగా అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాన్ని తారుమారు చెయ్యాలని చూస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా వాటిని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యక్రమ ఇంచార్జి ధారా సింగ్ , జిల్లా ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి సిపిఎం బృందం వినతి

**జనగాం మార్చి 23**

**(ప్రజా అక్షరం జిల్లా ప్రతినిధి):-**

జనగామ పట్టణంలోని ఇందిరమ్మ బాణాపురం కాలనీ వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు లో అండర్ పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేయాలని భువనగిరి పార్లమెంటు మెంబర్ చామల కిరణ్ కుమార్ రెడ్డి యాదగిరి గుట్టకు పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి సిపిఎం జిల్లా బృందం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ పట్టణంలోని నేషనల్ హైవే 163 నంబర్ హైదరాబాద్ రోడ్డు నుండి హన్మకొండ రోడ్డును దుద్దేడ రోడ్డును లింక్ చేస్తూ నిర్మిస్తున్న నేషనల్ హైవే 365/%దీ% బైపాస్ రోడ్డు బానాపురం వద్ద నుండి రైల్వే ట్రాక్ నుండి వస్తున్న బ్రిడ్జి నిర్మాణం అందర పాస్ బ్రిడ్జిని నిర్మించకుండా దారి మళ్లించడం వల్ల జనగామ పట్టణం లోని రెండు, మూడు విడుదల ఇందిరమ్మ కాలనీ ఎసి రెడ్డి నగర్ 2%దీఖ% కాలనీ మూడో విడత ఇందిరమ్మ కాలనీ ఎల్లంల సిద్దేంకి చౌదర్ పల్లి పెద్దరామ్ చర్ల శ్రీనివాసపురం పోచన్నపేట కొలనుపాక ఈ గ్రామాల ప్రజలు వివిధ అవసరాల కోసం నిత్యవసరాల కోసం చదువు వైద్యం మార్కెట్ ఇతర అవసరాల కోసం వచ్చి పోయేవారికి అందర పాస్ బ్రిడ్జి నిర్మాణం లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా మహిళలు వృద్ధులు విద్యార్థులు పిల్లలు రోడ్డు దాటే క్రమంలో  ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అండర్పాస్ బ్రిడ్జి ఏర్పాటుకు నేషనల్ హైవే అథారిటీ దృష్టికి తీసుకువెళ్లి నిర్వాణ డిజైన్ లో మార్పులు చేయించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని వారు ఎంపీ ని కోరారు. ఈ సందర్భంగా ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పందించి



మాట్లాడుతూ మీరు ఇచ్చిన వినతి పత్రాన్ని అనుసరించి నేషనల్ హైవే అథారిటీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ సిపిఎం నాయకులు పోతుకోనూరి కనక చారి యాదగిరిగుట్ట సిపిఎం మండల కార్యదర్శి పోశెట్టి లు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ఆలేరు మార్చి 23**

**(ప్రజా అక్షరం స్టేట్ బ్యూరో):-**

పవిత్ర రంజాన్ మాసంలో  ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు.అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నెలవంక చూసినప్పటినుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమంలో ఆలేరు



మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## కేసిఆర్ దిష్టిబొమ్మను తగలబెట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**గోదావరిఖని మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి):-**

రామగుండం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణ చౌరస్తాలో ఎన్ ఎస్ యు ఐ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మహంకాళి స్వామి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంతాన్ని దోచుకు తిన్నారే గాని అభివృద్ధి చేసింది ఏం లేదన్నారు. సుమారు 500 కోట్ల నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పై మాజీ సీఎం కేసీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోమన్నారు.గోదావరి గోస పేరుతో పాదయాత్ర చేస్తే ప్రజలు సహించరన్నారు. కాసుల కోసం కక్కుర్తి పడిన బీఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టులను కోట్లాది రూపాయలు దండుకున్నారని అన్నారు.ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పినప్పటికీ నాయకులకు సిగ్గు లేదన్నారు. 119 నియోజకవర్గాలలో రామగుండం నియోజకవర్గాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దుతున్న మక్కాన్ సింగ్ పై అవాకులు చివాకులు చేస్తే ఖబర్దార్ అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కురువ మల్లేష్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు రాజుల వాసిరెడ్డి

**నారాయణపేట, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

మక్తల్ మండల పరిధిలోని  జక్లేర్ గ్రామానికి చెందిన కురువ మల్లేష్ అందరివాడిగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ ఉన్న సందర్భంలో అందరి మదిలో నిలిచిన మల్లేష్ కు గుండె చికిత్స జరిగింది. విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ నాయకులు రాజుల రెడ్డి ఆదివారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కురువ మల్లేష్ నివాసంలో ఆయనను కలుసుకొని పరామర్శించారు. ఆరోగ్యాన్ని చక్కగా కాపాడుకోవాలని ఆ తర్వాత ఆ భగవంతుడు ఉన్నాడని మల్లేష్కు మనోధైర్యాన్ని నింపుతూ ఆప్యాయంగా పలకరించాడు రాజుల ఆశ రెడ్డి.



## కొన్నే గ్రామంలో ఘనంగా దొడ్డి కొమురయ్య విగ్రహా ఆవిష్కరణ

**బచ్చన్నపేట మార్చి 23 ప్రజా అక్షరం ప్రతినిధి**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం కొన్నే గ్రామ కురుమ కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయి కురుమ సంఘం పెద్దలు, కొన్నే గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటానికి ఊతమందిస్తూ బుల్లెట్ల తూటలకు నేలకొరిగిన తొలి యోధుడు దొడ్డి కొమురయ్య అని ఆయన అందించిన పోరాట జ్వాల తెలంగాణ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషిస్తూ, నిజాం నిరంకుషత్వానికి, దొరలు, దేశ్ముఖ్ల పాలనకు, చరమగీతం పాడిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు కురుమ కుల ఐక్యత వర్ధిల్లాలని, దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు.



## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత...

### కేసు నమోదు మద్దూర్ పిఎస్  ఎస్సై విజయ్

**నారాయణపేట, మార్చి 23 (ప్రజా అక్షరం ప్రతినిధి ):**

మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లింగాల్చేడ్ వాగు నుంచి అర్ధరాత్రి  అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మద్దూరు పోలీసులు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్ No. TG38T0365, trolley No: TG38T366 పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ఎక్కమేడు గ్రామనికి చెందిన ట్రాక్టర్ యజమాని గాదెపాక బాలవర్ధన్ పై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్సై విజయ్ తెలిపారు.  మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ విజయ్ హెచ్చరించారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**ఓల్డ్ బోయినపల్లి,మన ప్రజా అక్షరం ప్రతినిధి)**

ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్ద నరసింహ యాదవ్ గారు అన్నారు. గౌరీ నగర్ మసీద్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ ముద్దం పాల్గొని ప్రసంగిస్తూ ముస్లింలు ఉపవాస దీక్షలను పవిత్రంగా భావిస్తారని అన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ నరేంద్ర గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, సయ్యద్ ఏజాజ్, మైనారిటీ ప్రముఖులు నవాజ్ గౌరీ, ఇలియాస్ బేగ్ , నదేం పటేల్, సదన్ గౌరీ, షేక్ షకీల్,శనవాన్ తదితరులు పాల్గొన్నారు.





## వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**రామన్నపేట మార్చి 23**

రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేక కార్యక్రమం చేయడం జరిగినది గత 35 సంవత్సరాల నుంచి పోరాటం చేస్తూ నేడు అసెంబ్లీలో వర్గీకరణ జరగడం చాలా గొప్ప విషయమని ఇది కేవలం మందకృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితంగా మాత్రమే మాదిగలకు వారి ఉపకులాలకు తొమ్మిది శాతం రిజర్వేషన్ వర్తించడం చాలా గొప్ప విషయమని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఆది జాంబవ యువజన సంఘం అధ్యక్షులు సండ్ల లింగయ్య తలారి శేఖర్  నకిరేకంటి రవి  కురుమ వెంకటేశం మాజీ ఎంపీటీసీ బాబురావు మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల నరసింహ కే సంజీవ  మల్లేష్  జే లింగయ్య కురుమ మహేందర్  గూని రాజు  నకిరేకంటి గణేష్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కందాల దేవేందర్ తలారి నరసింహ  ఇస్తారి జిల్క సాయిలు  శ్రీరాములు జుంపాల మల్లేష్  గూని స్వామి చిన్ని స్వామి బజార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



